| 23వ అధ్యాయము | | **Luke Chapter 23** |
|---|---|---|
| అంతట వారందరును లేచి ఆయనను పిలాతు నొద్దకు తీసుకొని పోయి - | 1 | And the whole multitude of them arose, and **led** him unto Pilate. Matt 27:2, Mark 15:1, John 18:28, Acts 3:13 |
| "ఇతడు మా జనమును తిరుగబడ ప్రేరేపించుచు, కైసరునకు పన్నియ్యవద్దనియు, తానే క్రీస్తను ఒక రాజుననియు చెప్పగా మేము వింటిమి" అని ఆయన మీద నేరము మోపసాగిరి. | 2 | And they began to accuse him, saying, We found this fellow perverting the nation, and forbidding to give tribute to Caesar, saying that he himself is Christ a King. |
| పిలాతు - "నీవు యూదుల రాజువా?" అని ఆయనను అడుగగా, ఆయన - "నీవన్నట్టే" అని అతనితో చెప్పెను. | 3 | And **Pilate** asked him, saying, Art thou the King of the Jews? And he answered him and said, ***Thou sayest it.*** Matt 27:11, Mark 15:2, John 18:33, 1st Tim 6:13 |
| పిలాతు ప్రధాన యాజకులతోను జనసమూహములతోను - ఈ మనుష్యుని యందు నాకు ఏ నేరము కనబడలేదనెను. | 4 | Then said Pilate to the chief priests and to the people, I find no fault in this man. |
| అయితే వారు - ఇతడు గలిలయ దేశము మొదలుకొని ఇంతవరకును యూదయ దేశమందంతట ఉపదేశించుచు ప్రజలను రేపు చున్నాడని మరింత పట్టుదలగా చెప్పిరి. | 5 | And they were the more fierce, saying, He stirreth up the people, teaching throughout all Jewry, beginning from Galilee to this place. |
| పిలాతు ఈ మాట విని - ఈ మనుష్యుడు గలిలయుడా? అని అడిగి, ఆయన హేరోదు అధికారము క్రింద నున్న | 6 | When Pilate heard of Galilee, he asked whether the man were a Galilaean. |
| ప్రదేశపువాడనితెలుసుకొనిహేరోదునొద్దకుఆయనను పంపెను. హేరోదు ఆ దినములలో యెరూషలేములో నుండెను. | 7 | And as soon as he knew that he belonged unto Herod's jurisdiction, he sent him to Herod, who himself also was at Jerusalem at that time. |
| హేరోదు యేసును చూచి మిక్కిలి సంతోషించెను. ఆయనను గూర్చి చాల సంగతులు విన్నందున ఆయన ఏదైనను ఒక సూచక క్రియ చేయగా చూడ నిరీక్షించి, బహుకాలము నుండి ఆయనను చూడగోరెను. | 8 | And when Herod saw Jesus, he was exceeding glad: for he was desirous to see him of a long season, because he had heard many things of him; and he hoped to have seen some miracle done by him. |
| ఆయనను చూచినప్పుడు చాల ప్రశ్నలు వేసినను ఆయన అతనికి ఉత్తరమేమియు ఇయ్యలేదు. | 9 | Then he questioned with him in many words; but he answered him nothing. |
| ప్రధానయాజకులును శాస్త్రులును నిలువబడి ఆయన మీద తీక్షణముగా నేరము మోపిరి. | 10 | And the chief priests and scribes stood and vehemently accused him. |
| హేరోదు తన సైనికులతో కలసి ఆయనను తృణీకరించి, అపహసించి ఆయనకు ప్రశస్తమైన వస్త్రము తొడిగించి పిలాతునొద్దకు మరల పంపెను. | 11 | And Herod with his men of war set him at nought, and mocked him, and **arrayed** him in a gorgeous robe, and sent him again to Pilate. Matt 27:28 |
| అంతకుముందు హేరోదును పిలాతును ఒకని కొకడు శత్రువులై యుండి ఆ దినముననే యొకనికొకడు మిత్రులైరి. | 12 | And the same day Pilate and Herod were made friends together: for before they were at enmity between themselves. |
| అంతట పిలాతు ప్రధానయాజకులను అధికారులను ప్రజలను పిలిపించి, ప్రజలు తిరుగబడునట్లు చేయుచున్నాడని మీరీ | 13 | And Pilate, when he had called together the chief priests and the rulers and the people, |
| మనుష్యుని నా యొద్దకు తెచ్చితిరే, ఇదిగో నేను మీ యెదుట ఇతనిని విమర్శింపగా మీరితని మీద మోపిన నేరములలో ఒక్కటైనను నాకు కనబడలేదు హేరోదునకు గూడ కనబడ లేదు. | 14 | Said unto them, Ye have brought this man unto me, as one that perverteth the people: and, behold, I, having examined him before you, have found no fault in this man touch-ing those things whereof ye accuse him: |
| హేరోదు అతనిని తిరిగి మా యొద్దకు పంపెను గదా? కనుక మరణమునకుతగిన దేదియు ఇతడుచేయలేదు. | 15 | No, nor yet Herod: for I sent you to him; and, lo, nothing worthy of death is done unto him. |
| కాబట్టి నేనితనిని శిక్షించి విడుదల చేయుదునని వారితో చెప్పగా | 16 | I will therefore chastise him, and release him. |
| వారందరు - వీనిని చంపివేసి | 17 | (For of necessity he must **release** one unto them at the feast.) Matt 27:15, Mark 15:6, John 18:39 |
| మాకు బరబ్బను విడుదల చేయుమని ఏకగ్రీవముగా కేకలు వేసిరి. | 18 | And they cried out all at once, saying, Away with this man, and **release** unto us Barabbas: Matt 27:20, Mark 15:11, John 18:40, Acts 3:14 |

| | | |
|---|---|---|
| వీడు పట్టణములో జరిగించిన యొక అల్లరి నిమిత్తమును నరహత్య నిమిత్తమును చెరసాలలో వేయబడినవాడు. | 19 | (Who for a certain sedition made in the city, and for murder, was cast into prison.) |
| పిలాతు యేసును విడుదల చేయగోరి వారితో తిరిగి మాట లాడినను, | 20 | Pilate therefore, willing to release Jesus, spake again to them. |
| వారు– వీనిని సిలువ వేయుము, సిలువ వేయుము అని కేకలు వేసిరి. | 21 | But they cried, saying, Crucify him, crucify him. |
| మూడవమారు అతడు - ఎందుకు? ఇతడు ఏ దుష్కార్యము చేసెను? ఇతనియందు మరణమునకు తగిన నేరమేమియు నాకగుపడలేదు గనుక ఇతనిని శిక్షించి విడుదల చేతునని వారితో చెప్పెను. | 22 | And he said unto them the third time, Why, what evil hath he done? I have found no cause of death in him: I will therefore chastise him, and let him go. |
| అయితే వారొకే పట్టుదలగా పెద్ద కేకలు వేసి, వీనిని సిలువ వేయుమని అడుగగా వారి కేకలే గెలిచెను. | 23 | And they were instant with loud voices, requiring that he might be crucified. And the voices of them and of the chief priests prevailed. |
| కాగా వారడిగినట్టే జరుగవలెనని పిలాతు తీర్పు తీర్చి, | 24 | And Pilate gave sentence that it should be as they required. |
| అల్లరి నిమిత్తమును నరహత్య నిమిత్తమును చెరసాలలో వేయబడియుండిన వానిని వారడిగినట్టు వారికి విడుదల చేసి, యేసును వారి కిష్టము వచ్చినట్టు చేయుటకు అప్పగించెను. | 25 | And he released unto them him that for sedition and murder was cast into prison, whom they had desired; but he delivered Jesus to their will. |
| వారాయనను తీసుకొని పోవుచుండగా పల్లెటూరి నుండి వచ్చుచున్న కురేనీయుడైన సీమోనను ఒకని పట్టుకొని, యేసు వెంట సిలువను మోయుటకు అతని మీద దానిని పెట్టిరి. | 26 | And as they led him away, they laid hold upon one Simon, a Cyrenian, coming out of the country, and on him they laid the cross, that he might bear it after Jesus. |
| గొప్ప జనసమూహమును, ఆయనను గూర్చి రొమ్ము కొట్టుకొనుచు దుఃఖించుచున్న చాలమంది స్త్రీలును ఆయనను వెంబడించిరి. | 27 | And there followed him a great company of people, and of women, which also bewailed and lamented him. |
| యేసు వారివైపు తిరిగి – “యెరూషలేము కుమార్తెలారా, నా నిమిత్తము ఏడ్వకుడి మీ నిమిత్తమును మీ పిల్లల నిమిత్తమును ఏడ్వుడి. | 28 | But Jesus turning unto them said, ***Daughters of Jerusalem, weep not for me, but weep for yourselves, and for your children.*** |
| ఇదిగో గొడ్రాండును కనని గర్భములును పాలియ్యని స్తనములును ధన్యములైనవని చెప్పు దినములు వచ్చుచున్నవి. | 29 | ***For, behold, the days are coming, in the which they shall say, Blessed are the barren, and the wombs that never bare, and the paps which never gave suck.*** |
| అప్పుడు మా మీద పడుడని పర్వతములతోను, మమ్ము కప్పుడని కొండలతోను జనులు చెప్పసాగుదురు | 30 | ***Then shall they begin to say to the mountains, Fall on us; and to the hills, Cover us.*** |
| వారు పచ్చిమ్రానుకే ఈలాగు చేసిన యెడల ఎండిన దాని కేమిచేయుదురో” యని చెప్పెను. | 31 | ***For if they do these things in a green tree, what shall be done in the dry?*** |
| మరి యిద్దరు ఆయనతో కూడ చంపబడుటకు తేబడిరి వారు నేరము చేసినవారు. | 32 | And there were also **two** other, malefactors, led with him to be put to death. Matt 27:38, Mark 15:27, John 19:18 |
| వారు కపాలమనబడిన స్థలమునకు వచ్చినప్పుడు అక్కడ కుడివైపున ఒకనిని, ఎడమవైపున ఒకనిని ఆ నేరస్థులను ఆయనతో కూడ సిలువ వేసిరి. | 33 | And when they were come to the place, which is called Calvary, there they crucified him, and the malefactors, one on the right hand, and the other on the left. |
| యేసు “తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము” అని చెప్పెను. వారు ఆయన వస్త్రములు పంచుకొనుటకై చీట్లు వేసిరి. | 34 | Then said Jesus, ***Father, forgive them; for they know not what they do.*** And they parted his raiment, and cast lots. Prov 25:21,22. Matt 5:44, Luke 6:27, Luke 6:35, Acts 7:60, Romans 12:20 |
| ప్రజలు నిలువబడి చూచుచుండిరి అధికారులును – వీడు ఇతరులను రక్షించెను వీడు దేవుడేర్పరచుకొనిన క్రీస్తు అయిన యెడల తన్ను తాను రక్షించుకొనునని అపహసించిరి. | 35 | And the people stood beholding. And the rulers also with them derided him, saying, He saved others; let him save himself, if he be Christ, the chosen of God. |
| అంతట సైనికులు ఆయన యొద్దకు వచ్చి, ఆయనకు | 36 | And the soldiers also mocked him, coming to him, and offering him vinegar, |
| చిరకనిచ్చి –“నీవు యూదుల రాజువైతే నిన్ను నీవే రక్షించుకొనుము” అని ఆయనను అపహసించిరి. | 37 | And saying, If thou be the king of the Jews, save thyself. |

| | | |
|---|---|---|
| ఇతడు యూదుల రాజని పైవిలాసము కూడా ఆయనకు పైగా వ్రాయబడెను. | **38** | And a superscription also was written over him in letters of Greek, and Latin, and Hebrew, THIS IS THE KING OF THE JEWS. |
| వ్రేలాడ వేయబడిన ఆ నేరస్థులలో ఒకడు ఆయనను దూషించుచు - నీవు క్రీస్తువు గదా? నిన్ను నీవు రక్షించుకొనుము, మమ్మును కూడ రక్షించుమని చెప్పెను. | **39** | And one of the malefactors which were hanged **railed** on him, saying, If thou be Christ, save thyself and us. Matt 27:44 |
| అయితే రెండవవాడు వానిని గద్దించి - నీవును అదే శిక్షావిధిలో ఉన్నావుగనుక దేవునికిభయపడవా? | **40** | But the other answering rebuked him, saying, Dost not thou fear God, seeing thou art in the same condemnation? |
| మనకైతే ఇది న్యాయమే మనము చేసిన వాటికి తగిన ఫలము పొందు చున్నాము గాని ఈయన ఏ తప్పిదమును చేయలేదని చెప్పి | **41** | And we indeed justly; for we receive the due reward of our deeds: but this man hath done nothing amiss. |
| ఆయనను చూచి - "యేసూ, నీవు నీ రాజ్యములోనికి వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకము చేసుకొనుమనెను." | **42** | And he said unto Jesus, Lord, remember me when thou comest into thy kingdom. |
| అందుకాయన వానితో - "నేడు నీవు నాతో కూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పు చున్నాను" అనెను. | **43** | And Jesus said unto him, ***Verily I say unto thee, To day shalt thou be with me in paradise.*** |
| అప్పుడు రమారమి మధ్యాహ్నమాయెను. అది మొదలుకొని మూడు గంటల వరకు ఆ దేశమంతటి మీద చీకటి కమ్మెను. | **44** | And it was about the sixth hour, and there was a darkness over all the earth until the ninth hour. |
| సూర్యుడు అదృశ్యుడాయెను గర్భాలయపు తెర నడిమికి చినిగెను. | **45** | And the sun was darkened, and the **veil** of the temple was rent in the midst. Exod 26:31, 2nd Chron 3:14, Matt 27:51, Mark 15:38, Eph 2:14, Heb 6:19, Heb 10:20 |
| అప్పుడు యేసు గొప్ప శబ్దముతో కేక వేసి - "తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను" అనెను. ఆయన ఈలాగు చెప్పి ప్రాణము విడిచెను. | **46** | And when Jesus had cried with a loud voice, he said, ***Father, into thy hands I commend my spirit:*** and having said thus, he gave up the ghost. |
| శతాధిపతి జరిగినది చూచి ఈ మనుష్యుడు నిజముగా నీతిమంతుడై యుండెనని చెప్పి దేవుని మహిమపరచెను. | **47** | Now when the centurion **saw** what was done, he glorified God, saying, Certainly this was a righteous man. Exod 20:18, Matt 27:54, Mark 15:39 |
| చూచుటకై కూడివచ్చిన ప్రజలందరు జరిగిన కార్యములు చూచి రొమ్ము కొట్టుకొనుచు తిరిగి వెళ్ళిరి. ఆయనకు నెళవైన | **48** | And all the people that came together to that sight, beholding the things which were done, smote their breasts, and returned. |
| వారందరును గలిలయనుండి ఆయనను వెంబడించిన స్త్రీలును దూరముగా నిల్చుండి వీటిని చూచుచుండిరి. | **49** | And all his acquaintance, and the women that followed him from Galilee, stood afar off, beholding these things. |
| అరిమతయి అను యూదుల పట్టణపు సభ్యుడైన యోసేపు అను ఒకడుండెను. | **50** | And, behold, there was a man named **Joseph**, a counsellor; and he was a good man, and a just: Matt 27:57, Mark 15:43, John 19:38 |
| అతడు సజ్జనుడును నీతిమంతుడునై యుండి వారి ఆలోచనకును వారు చేసిన పనికిని సమ్మతింపక దేవుని రాజ్యము కొరకు కనిపెట్టుచుండినవాడు. | **51** | (The same had not consented to the counsel and deed of them;) he was of Arimathaea, a city of the Jews: who also himself waited for the kingdom of God. |
| అతడు పిలాతు నొద్దకు వెళ్ళి, యేసు దేహము తనకిమ్మని అడుగుకొని, | **52** | This man went unto Pilate, and begged the body of Jesus. |
| దానిని క్రిందికి దించి, సన్నపు నార బట్టతో చుట్టి, తొలిచిన రాతి సమాధిలో నుంచెను. అందులో ఎవడును అంతకు మునుపెప్పుడును ఉంచబడలేదు. | **53** | And he took it down, and wrapped it in linen, and laid it in a sepulchre that was hewn in stone, wherein never man before was laid. |
| ఆ దినము సిద్ధ పరచు దినము విశ్రాంతి దినారంభము కావచ్చెను. | **54** | And that day was the preparation, and the sabbath drew on. |
| అప్పుడు గలిలయనుండి ఆయనతో కూడ వచ్చిన స్త్రీలు వెంట వెళ్ళి ఆ సమాధిని, ఆయన దేహము ఏలాగుంచబడెనో చూచి | **55** | And the women also, which came with him from Galilee, followed after, and beheld the sepulchre, and how his body was laid. |
| తిరిగి వెళ్ళి, సుగంధద్రవ్యములను పరిమళతైలములను సిద్ధపరచి, ఆజ్ఞ చొప్పున విశ్రాంతి దినమున తీరికగా ఉండిరి. | **56** | And they returned, and prepared spices and ointments; and rested the sabbath day according to the commandment. |